www.prajasakti.com

ప్రజాశక్తి

ఆదివారం 27 ఆగస్టు 2023

5

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ

పథకాలను అందించేందుకే సచివాలయాలు

ప్రజాశక్తి - మామిడికుదురు

ప్రజలకు పారదర్శకంగా సంక్షేమ అభివృద్ధి, పథకాలు అందించేందుకు మెరుగైన వ్యవస్థగా సచివాలయాలు ఏర్పాటుచేశారని పి.గన్న వరం ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు పేర్కొన్నారు. పెదపట్నంలో ఎన్ఆర్ఇజిఎస్ నిధులు రూ.25 లక్షల వ్యయంతో అదనపు సచివాలయ భవనాన్ని శనివారం సర్పంచ్ గుబ్బల దుర్గ, ఎంఎల్ఎ చిట్టిబాబులు ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యుడు కె.అంజిబాబు, ఎంపిటిసి సభ్యురాలు కడలి పద్మావతి, నగరం ఎఎంసి వైస్ ఛైర్‌పర్సన్ కొమ్ముల సత్యామణి రాము, కుసుమ శ్రీధర్,తులా గోపాలకృష్ణ,జక్కంపూడి వాసు తదితరులు పాల్గొన్నారు.



సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్నఎంఎల్ఎ

మాతాశిశు మరణాల నివారణకు చర్యలు

కలెక్టర్ హిమాన్షు శుక్లా

ప్రజాశక్తి -అమలాపురం

స్త్రీ శిశు సంక్షేమ, వైద్య ఆరోగ్య శాఖలు పూర్తి సమన్వయంతో మాతాశిశు మరణాలను నివారణకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా వైద్యాధికారుల ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్ నందు వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖల పని తీరుపై సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కోనసీమ జిల్లాలో సాధారణ ప్రసవాలు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం వైద్య రంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ విప్లవాత్మకమైన మార్పులు తీసుకుని వచ్చి ఫ్యామిలీ డాక్టర్ వంటి ఎన్నో సంస్కరణలను అమలు చేస్తోందన్నారు. సాధారణ ప్రసవాలన్నీ అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో నిర్వహించాలని, ప్రాథ మిక ఆరోగ్య కేంద్రాలలో వీలుకాని పక్షంలో మరియు హైరిస్కు గర్భిణుల శస్త్ర చికిత్సలు సామాజిక ఆరోగ్య కేంద్రాలు ప్రాంతీయ ఆసుపత్రుల్లో నిర్వహించాలని సూచిం చారు. ఎ ఎన్ఎంలు, కమ్యూనిటీ హెల్త్ వర్కర్లు వారి పని చేసే గ్రామాల్లో నివాసం ఉండాలని ఆయన స్పష్టం చేశారు. జిల్లా స్త్రీ శిశు సంక్షేమం, కార్మిక, వైద్య శాఖల సమన్వయంతో టీనేజ్లో బాలికలు గర్భం దాల్చ కుండా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి వాటి వల్ల జరిగే అనర్థాలపై అవగాహన కల్పించి సమాజంలో చైతన్యం తీసుకురా వాలన్నారు. అనుబంధ పోషకాహారం, వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ, టేక్ హోమ్ రేషన్ సక్రమంగా అమలు చేసి గర్భిణులు, బాలింతలు, చిన్నారులలో ఐరన్, రక్తహీనత, పోషకాహార లోపాల నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. చిన్నారులకు వ్యాధినిరోధక టీకాలు, పూర్వపు ప్రాథమిక విద్య, ఆటపాటల ద్వారా చిన్నారులలో ఆలోచన శక్తిని పెంపొందించడం, ఆరోగ్య విద్యపై అవగాహన పిల్లల్లో కల్పించి పోషకాహార స్థాయిని మెరుగుపరుస్తూ మానసిక స్థాయిని పెంపొందించాలన్నారు. పౌష్టికాహార లేమితో ఉన్న గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పాలిట వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ ఒక వరంగా మా రిందని సూచించారు. ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని పూర్తిస్థాయిలో అమలు చేస్తూ ప్రజల ఆరోగ్య పరిరక్షణలో కీలకంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ పద్మశ్రీ రాణి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎం.దుర్గారావు దొర, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ సాధికారత అధికారి జివి.సత్యవాణి,తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా

విద్యార్థుల వివరాలు స్టూడెంట్ ఇన్ఫో యాప్‌లో నమోదు చేయాలి

స్థానిక కలెక్టరేట్ నందు విద్యాశాఖ మున్సి పల్ అధికారులు ప్రభుత్వ, ప్రైవేటు విద్యా వ్యవస్థల యాజమాన్యాలు ఎంపిడిఒలతో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా సమావేశం నిర్వహించారు. గ్రాస్ ఎన్రోల్మెంట్ నిష్పత్తి, స్టూడెంట్ ఇన్ఫో యాప్ పురోగతిపై సమీక్షిం చారు. జిల్లాలో ఉన్న పాఠశాలలు, కళాశాలల విద్యార్థినీ విద్యార్థుల పూర్తి వివరాలు స్టూడెంట్ ఇన్ఫో యాప్ లో నమోదు చేయాలని . వివిధ కళాశాల పాఠశాలల ప్రభుత్వ ప్రైవేటు యాజమాన్యాలను ప్రిన్సిపల్స్‌నుఆదేశించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సుస్థిరాభివద్ధి లక్ష్యాలలో గ్రాస్ ఎన్రోల్మెంట్ ఒకటిన్నారు. 2005- 2018 మధ్య పుట్టిన విద్యార్థినీ విద్యార్థుల డేటా స్టూడెంట్ ఇన్ఫో యాప్లో డేటా ఎంట్రీ జరగాలని ఆదేశించారు. వాలంటీర్లు సహకారంతో బడి ఈడు పిల్లలం దరూ పాఠశాలలో ఉండేటట్లుగా చర్యలు తీసుకోవాలన్నారుక ార్యక్రమంలో డిఇఒ ఎం.కమలకుమారి, జిల్లా ఒకేషనల్ ఎడ్యుకేషన్ అధికారి సత్యనారాయరెడ్డి, జిల్లా గ్రామ వార్డు సచివాలయం నోడల్ అధికారి కె.భీమేశ్వరరావు మున్సిపల్ కమిషనర్లు, విఐపి నాయుడు ఎంపిడిఒలు తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ అంశాలపై సమీక్ష

కలెక్టరేట్ నుంచి జిల్లాలోని రెవిన్యూ డివిజనల్ అధికారులు, మండల తహశీల్దార్లు, గ్రామ రెవెన్యూ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు రెవెన్యూ అంశాల పై జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు భూ రక్ష రీసర్వే ఇప్పటివరకు ప్రారంభించని, రీసర్వే పూర్తయిన గ్రామాల్లో అసైన్మెంట్ భూములను 20 సంవత్సరాలు పైబడి అనుభవిస్తున్న హక్కు దారులను గుర్తించాలన్నారు. వారికి యాజమాన్య హక్కులు కల్పించే విధంగా వారికి సంబంధించిన డేటాను కచ్చితత్వంతో వెబ్లాండ్ పోర్టల్లో నమోదు చేయాలని మండల స్థాయి అధికారులను ఆదేశించారు. గ్రామ సర్వీస్ ఇనామ్ భూములలో రైత్వారీ పట్టా ఉన్న భూములకు సంబంధించిన యజమానులకు లేదా వారి వారసులకు లేదా ప్రస్తుతం సర్వీస్ ఇనాము భూములను కొనుగోలు చేసిన వ్యక్తులకు సంబంధించి తుది డేటాను ఆన్లైన్ లో నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.నుపూర్ అజయ్, డిఆర్ఒ సత్తిబాబు, తహశీల్దార్లు, విఆర్ఒలు పాల్గొన్నారు.

4 నుంచి ఎస్ఎఫ్ఐ సైకిల్‌యాత్ర

ప్రజాశక్తి-అమలాపురం

ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ అధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అశోక్ చేతుల మీదుగా విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం విద్యార్థి సంగ్రా సైకిల్ యాత్ర పోస్టర్‌ను శనివారం అమలాపురం యుటిఎఫ్ హోమ్ నందు ఆవిష్కరించారు. ఈ సైకిల్ యాత్ర సెప్టెంబర్ 4వ తేదీ నుంచి 8వ తేదీ వరకు జిల్లా అంతటా కొనసాగుతుంది అని ఎస్ఎఫ్ఐ నాయకులు పేర్కొన్నారు. ఈ పోస్టర్ ఆవిష్కరణలో బాగంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అశోక్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు ఉచిత పంపిణీ చేయా లని, భోజన పథకం అమలు చేయాలని, ప్రభుత్వ పాఠశాలలు జూనియర్ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని మౌలిక సదుపాయాలు కల్పించాలని, అమలాపురంలో డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని, సంక్షేమ హాస్టల్స్ మెస్‌చార్జీలు పెండింగ్లో ఉన్న కాస్మెటిక్ చార్జెస్ రిలీజ్‌చేయాలని, రెగ్యులర్‌గా మెడికల్ క్యాంపులు నిర్వహించాలని, అధ్వాన స్థితిలో ఉన్న వసతి గహాలు నిర్మించాలని, ఎన్ఇపి రద్దు చేయాలనీ, అలాగే ఇతర విద్యార్థి సమస్యల కోసం మాట్లాడారు. ఈ సంగ్రామ సైకిల్ యాత్రలో వచ్చిన సమస్యల పై జిల్లా కలెక్టర్‌కి విన్నపించుకుంటాం అని పేర్కొన్నారు. ఈ పోస్టర్ ఆవిష్కరణలో కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు మధన్ జిల్లా కమిటీ సభ్యులు శంకర్, ప్రణీత్ సాయి, యువ, సందీప్, శివ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ సైకిల్ యాత్ర ఆవిష్కరిస్తున్న దృశ్యం

మృతుని కుటుంబాన్ని ఆదుకోవాలని వినతి

ప్రజాశక్తి-అమలాపురం

చనిపోయిన విద్యార్థి కుటుంబాన్ని ఆదుకోవాలని ఎంఎల్‌సి షేక్ సాబ్జి, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పి.మురుగేశ్వరరావు కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారికి శనివారం అందజేశారు. ఎంఎల్‌సి షేక్ సాబ్జి మాట్లాడుతూ కపిలేశ్వరపురం మండలం వాకతిప్ప ఉన్నత పాఠశాలనందు 9వ తరగతి విద్యార్థి అభిలాష్(14) ఆగస్టు 23వ తేదీ గురువారం సాయంకాలం తరగతి గదిలో తెల్ల తేలు కుట్టడం వలన ప్రాణాలు కోల్పోయాడన్నారు. మృతుని తండ్రి వై.ప్రసాద్, తల్లి శ్రీదేవి వీరు అత్యంత నిరుపేదలు అని, తల్లి కువైట్లో, తండ్రి వరంగల్లో ఉపాధి నిమిత్తం ఉంటున్నారనీ వీరికి ఇద్దరు పిల్లలు అన్నారు. చిన్న పిల్లవాడుచనిపోయాడనీ పెద్ద పిల్లవాడు ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతూ ఉన్నాడనీ వీరి కుటుంబ ఆర్థిక పరిస్థితులను దష్టిలో ఉంచుకుని ప్రభుత్వ నిబంధన ప్రకారం 10లక్షలు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలన్నారు. కుటుంబంలో తల్లిదండ్రులలో ఒకరికి ఔట్సోర్సింగ్లో ఉపాధి కల్పించాలని తూర్పు పశ్చిమగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎంఎల్‌సి షేక్ సాబ్జి అన్నారు. అనంతరం కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారికి ఆయన కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎంఎల్‌సితో పాటు యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పి.మురుగేశ్వరరావు పాల్గొన్నారు.

వినతి పత్రం అందజేస్తున్న ఎంఎల్‌సి షేక్ సాబ్జి

విద్యార్థి మృతికి సంతాపం

మండపేట కపిలేశ్వరపురం మండలంలోని కోరుమిల్లి గ్రామానికి చెందిన విద్యార్థి అభిలాష్ మృతికి ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు శనివారం సంతాపం తెలిపారు. మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రభుత్వం మృతుని కుటుంబాన్ని ఆదుకుని, 10 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. **కపిలేశ్వరపురం** కోరుమిల్లి గ్రామానికి చెందిన యాళంల అభిలాష్ వాకతిప్ప జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో తేలు కుట్టి కాకినాడ జి జి హెచ్ లో చికిత్స పొందుతూ మృతి చెందటం పట్ల ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు, ఎంఎల్‌సి షేక్ సాబ్జి శనివారం సంతాపంవ్యక్తంచేశారు.

పంట కోత ప్రయోగాలపై అవగాహన

ప్రజాశక్తి-అంబాజీపేట

వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో శనివారం అంబాజీపేట మండల వ్యవసాయ సహాయకులు (విఎఎ) మరియు ఉద్యానవన సహాయకులు (విహెచ్ఎ) లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఉప గణాంకాధికారి పివిఎస్.ప్రకాశరావు పంటకోత ప్రయోగానికి సంబంధించిన పియంఎఫ్‌బై మరియు సిసిఒ యాప్ లు ఉపయోగించు విధానంపై సమగ్రంగా వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు అంబాజీపేట ఎఒ సిహెచ్.విజయ్‌కుమార్, పి.గన్నవరం ఎఒ పి.కళ్యాణ్, ఎఇఒ డి.దుర్గారావు, ఎఎస్ఒలు ఎన్.పుష్ప రాజ్, పి.సత్యనారాయణమూర్తి, రెండు మండలాల విఎఎలు, విహెచ్ఎలు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ శాఖాధికారి

నిరసన తెలుపుతున్న నాయీబ్రాహ్మణులు

'అప్పనపల్లి'లో తలనీలాల మొక్కులు నిలిపివేత

ప్రజాశక్తి-మామిడికుదురు

అప్పనపల్లి బాల బాలాజీ స్వామి దేవస్థానంలో కేశన ఖండశాల్లో శనివారం నాయి బ్రాహ్మణులు కత్తెర డౌన్ కార్యక్రమం నిలిపివేసి అధికారుల వ్యవహార శైలిపై నిరసన వ్యక్తం చేశారు. దీంతో దూర ప్రాంతాల నుంచి మొక్కులు చెల్లించడానికి విచ్చేసిన భక్తులు ఏమీ చేయలేక సమీప గ్రామాల్లో నాయీ బ్రాహ్మణులు దగ్గరకు వెళ్లి అవస్థలు పడి తలనీలాలు సమర్పించుకున్న దుస్థితి నెలకొంది. రాష్ట్ర దేవాలయాల జెఎసి అధ్యక్షులు కుంటిపల్లి రాందాస్, మద్దతు తెలుపుతూ ఆలయంలో పనిచేస్తున్న 37 మంది నాయీ బ్రాహ్మణులకు నెలకు రూ.20,000 ఇవ్వాలని లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా కత్తి డౌన్ కార్యక్రమం నిర్వహిస్తామని స్వామిని హెచ్చరిక జారీ చేశారు. జిల్లా నాయీ బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు ఆర్.లోవరాజు మరియు కార్యవర్గం, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు ఎన్నింటి నాగేశ్వరరావు, రాజోలు మండల అధ్యక్షులు మానుకొండ ప్రసాద్, స్థానిక సర్పంచ్ గెడ్డం మంగాలక్ష్మి వెంటేశ్వరరావు, ఎంపిటిసి సభ్యురాలు బొంతు నీలిమ, కాంగ్రెస్, టిడిపి, జనసేన నాయకులు వారి న్యాయ సమ్మతిమైన సమస్య పరిష్కరించాలని మద్దతు తెలిపారు.

జెడ్.మేడపాడు గ్రామాభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-మండపేట

జెడ్. మేడపాడు గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు అన్నారు. శనివారం గ్రామంలో ఇంటింటికీ తాగునీరు అందించడంలో భాగం గా రూ.25.21 లక్షలతో చేపట్టనున్న జల జీవన్ మిషన్ కార్యక్రమానికి ఆయన శంకుస్థాపన చేశారు. సర్పంచ్ కంచర్ల చంద్రశేఖర్, ఎంపిటిసి సభ్యుడు దేవు ప్రసాద్ నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావే శంలో ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పంటను మార్కెట్ కు చేరవేసేం దుకు అనుగుణంగా కాలువగట్లను అభివృద్ధి చేసామన్నారు. గ్రామంలో శ్మశాన వాటిక సమస్యను పరిష్కరించడం జరిగిందన్నారు. త్వరలోనే కేశవరం- ద్వారపూడి - మేడపాడు రోడ్డు అభివద్ధి చేస్తామన్నారు. అనంతరం రైతులు ఎంఎల్‌సిని సత్కరించారు. కార్యక్రమానికి ఎంపిపి ఉండమట్ల వాసు, వైసిపి రాష్ట్ర నాయకులు దూలం వెంకన్నబాబు, వైస్ ఎంపిపి పసుమర్తి నాగేశ్వ రరావు, మెర్నిపాడు, ద్వారపూడి సర్పంచులు గారపాటి సౌజన్య అశోక్ కుమార్, ఈతకోట కిన్నెర, తులా శేషారావు, ఎఎంసి ఛైర్మన్ సిరిపురపు శ్రీనివాస్, వైస్ ఛైర్మన్ చక్కల శ్రీనివాస్, సొసైటీ ఛైర్మన్ తులా రంగారావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

శంకుస్థాపన కార్యక్రమంలో ఎంఎల్‌సి తోట, సర్పంచ్ చంద్రశేఖర్

గ్రూప్-1 విజేత భానుప్రకాష్‌రెడ్డికి సత్కారం

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

ఎపిపిఎస్ సి గ్రూప్-1 ఫలితాల్లో ఐదో ర్యాంకు సాధించి డిప్యూటీ కలెక్టర్ గా ఎంపికైన అనాతవరం సర్పంచ్ మిమ్మితి చిరంజీవి కుమారుడు భాను ప్రకాశ్ రెడ్డి ని శనివారం కూనవరంలో ఘనంగా సత్కరించారు. గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సర్పంచ్ వాకపల్లి ఈశ్వరి, ఎంపిటిసి సభ్యురాలు కాత్రు ధనలక్ష్మి,సొసైటీ అధ్యక్షులు ఊటాల రామాంజనేయులు, అంబేద్కర్ యువజన సంఘాలు కలిసి భాను ప్రకాశ్ రెడ్డిని ఘనంగా సత్కరించారు. భాను ప్రకాశ్ రెడ్డి ని అభినందించిన వారిలో గ్రామ పెద్దలు వాకపల్లి సత్యనారాయణ, కాత్రుకృష్ణ,బూసి సత్యనారాయణ, కుంచే బాబులు, సాపిరెడ్డి వీర్రాజు, సుందరనీడి శ్రీను,ఆకుల చెంచయ్య నాయుడు, నాగిరెడ్డి రాంబాబు, బొక్కా గంగాధర్ తదితరులు ఉన్నారు.



సత్కరిస్తున్న సర్పంచ్ ఈశ్వరి తదితరులు

వైసిపితో గ్రామ స్వరాజ్యం

సచివాలయ భవన ప్రారంభ సభలో మంత్రి వేణు

ప్రజాశక్తి-రామచంద్రపురం

వైసిపితోనే గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని సాధ్యమైందని రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ అన్నారు. ఆయన వేగాయమ్మ పేట పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత గ్రామ స్వరాజ్యం అమలు చేస్తున్న సిఎం జగన్ ప్రతి 2000 మందికి ఒక సచివాలయాన్ని, ప్రతి 50 మందికి ఒక వాలంటీర్ను ఏర్పాటు చేసి ప్రజల వద్దకు పాలన తీసుకువెళ్లారన్నారు. రామచంద్రపురంలో ముగ్గురు నాయకులు ఉన్నారని ఇక్కడ ప్రతిపక్షం లేకుండా ముఖ్యమంత్రి ఏర్పాటు చేశారని అన్నారు. వేగాయమ్మ పేటలో కొనుగోలు చేసిన ఇళ్ల స్థలాలతో పాటుగా గ్రామానికి ప్రభుత్వం రూ.27 కోట్లు ఖర్చు చేసిందన్నారు.అనంతరం వేగాయమ్మ పేటలో రూ.40 లక్షల తో నిర్మించిన సచివాలయ భవనాన్ని ప్రారంభి ంచారు. కార్యక్రమంలో ఎంపిపి అంబటి భవాని, జెడ్‌పిటిసి సభ్యుడు మెర్నీడి వెంకటేశ్వరరావు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ పండు గోవిందరాజు, వైసిపి నాయకులు ఇళ్ళ సూర్యనారాయణ టేకుమూడి సత్యనారాయణ, సర్పంచులు అంబటి తుకారం, సతీష్ కుమారి, పిల్లి రాంబాబు, కొత్తపల్లి అరుణ, పివివి రమణ, వెల్ల సర్పంచ్ సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

వేగాయమ్మ పేట బహిరంగ సభలో మాట్లాడుతున్న మంత్రి వేణు

సొసైటీ భవనానికి శంకుస్థాపన

కె.గంగవరం మండలం పాణింగిపల్లి గ్రామంలో రూ.30 లక్షలతో నిర్మించనున్న ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం భవనానికి, ఎస్‌సి కమ్యూనిటీ హాల్ రూ.10 లక్షలతో నిర్మించే భవనానికి మంత్రి వేణు శంకుస్థాపన చేశారు. నూతన సచివాలయ భవనాన్ని ప్రారంభించారు నాడు నేడు పనులలో భాగంగా నిర్మించే అదనపు తరగతి గదులకు ఆయన శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపిపి పంపన నాగమణి, పాణింగపల్లి సర్పంచ్ చీకట్ల సునీత, ఎఎంసి ఛైర్మన్ పండు గోవిందరాజు, వైసిపి నాయకులు కోటి వెంకట్రావు, పంపన సుబ్బారావు, బత్తుల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

జనసేన స్థూపాల ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఆలమూరు

మండలంలోని పెనికేరు గ్రామ జన సైనికులు గోపు గోపాల కృష్ణ, వనచర్ల దనరాజు, శీలం వెంకట రమణ ఆధ్వర్యంలో స్థానిక శెట్టిబలిజ పేట ముసలమ్మ గుడి దగ్గర, పంచాయతీ వద్ద గ్రామ పరిధిలో ఏర్పాటు చేసిన రెండు జెండా స్తూపాలను శనివారం ఘనంగా ఆవిష్కరించారు. జనసేన కొత్తపేట, మండపేట నియోజకవర్గాల ఇంఛార్జ్‌లు బండారు శ్రీనివాస్, వేగుళ్ల లీలాకృష్ణ స్థూపాల ఆవిష్కరణ అనంతరం ప్రసంగించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు తాళ్ల డేవిడ్, సంగీత సుభాష్, సూరపురెడ్డి సత్య, జనసైనికులు పాల్గొన్నారు.

స్థూపం ఆవిష్కరణలో జన సేన నేతలు



సత్కరిస్తున్న నర్సపూడి గ్రామ ప్రముఖులు

కీర్తిచక్ర పురస్కార గ్రహీత వాడపల్లి కుటుంబానికి సన్మానం

ప్రజాశక్తి - ఆలమూరు

2008లో ఆఫ్ఘనిస్తాన్‌లోని కాబూల్లో భారత రాయబార కార్యాలయంపై జరిగిన ఉగ్రవాదుల దాడిలో వాడపల్లి వెంకటేశ్వరరావు అమరులయ్యారు. ఆయన భారత ప్రభుత్వం కీర్తిచక్ర పురస్కారం అందించింది. వాడపల్లి వెంకటేశ్వరరావు కుటుంబాన్ని శనివారం నర్సిపూడి వెంకటేశ్వర స్వామి ఆలయ వేదికపై స్థానిక నేత వడ్డీ దొరయ్యానాయుడు ఆధ్వర్యంలో ఆలమూరు ఎఎంసి మాజీ ఛైర్మన్ దున్నే స్వామి నాయుడు, గ్రామ పెద్దలు సత్కరించారు. వాడపల్లి వెంకటేశ్వరరావు ఇండియన్ ఫారెన్ సర్వీస్‌లో అత్యుత్తమ సేవలు అందించారు. ఆయన సతీమణి మాలతీరావు రాజధాని ఢిల్లీలో ఫస్ట్‌సెక్రటరీ ఇన్‌కల్చర్‌గా తన సేవలంది స్తున్నారు. అయితే భారతదేశానికి వెంకటేశ్వ రరావు చేసిన సేవల్ని వారంతా గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో దేవస్థానం ఎసి కెవిఎన్‌డివి.ప్రసాదరావు, కార్యనిర్వాహకులు ఎంఎస్ఆర్.కష్ణ, రామాలయ పునర్నిర్మాణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



కౌలు రైతును సన్మానిస్తున్న ప్రతినిధులు

అధిక దిగుబడులు సాధిస్తున్న కౌలు రైతుకు సన్మానం

ప్రజాశక్తి-ఆలమూరు

మోదుకూరుకు చెందిన కౌలు రైతు గొడితి అబ్బులు చౌదరి కొన్ని ఏళ్ళ గా సుమారు 53 ఎకరాల భూమిలో వరిసాగు చేస్తు అధిక దిగుబడులు సాధిస్తున్నారు. అలాగే ప్రస్తుతం ఖరీఫ్ సీజన్లో కూడా గుమ్మిలేరు పరిధిలో 40 ఎకరాలు, మోదుకూరు పరిధిలో 13 ఎకరాలు మొత్తం 53 ఎకరాలు వరిసాగు చేస్తున్నారు. దీంతో శనివారం గుమ్మిలేరు గ్రామ సర్పంచ్ గుణ్ణం రాంబాబు ఆధ్వర్యంలో కౌలు రైతును మండల సర్వసభ్య సమావేశంలో పలు శాఖల అధికారులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో అబ్బుల చౌదరిని సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దేశానికి వెన్నుముక రైతన్నని రైతు బాగుంటే దేశం బాగుంటుందని వారు కొనియాడారు. కార్యక్రమంలో ఎంపిపి తోరాటి లక్ష్మణరావు, జెడ్‌పిటిసి సభ్యుడు తోరాటి సీతామహాలక్ష్మి, ఎంపిడిఒ కె.జాన్ లింకన్, పశుసంవర్ధక శాఖ ఎడి ఎల్.అనిత, ఎఒ సోమిరెడ్డి లక్ష్మి లావణ్య, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



ఘనంగా మదర్ థెరిసా జయంతి

మదర్ థెరిసా జయంతిని జిల్లావ్యాప్తంగా శనివారం ఘనంగా నిర్వహించారు

ప్రజాశక్తి-యంత్రాంగం

అమలాపురం మదర్ థెరీసా జయంతి సందర్భంగా శనివారం అమలాపురం లయన్స్ క్లబ్ తరఫున కొంకాపల్లి మనోవికాస కేంద్రం లోని మానసిక వికలాంగులకు భూపయ్య అగ్రహారంలో లూయిస్ అంధుల పాఠశాలవిద్యార్థులకు స్వీట్లు, పండ్లు పంచిపెట్టారు. కార్యక్రమానికి ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ లయన్ పడాల నాయుడు ఆధ్వర్యంలో ముఖ్య అతిథి లయన్ జంపన సుమన్ వర్మ, జెడ్‌సి ఎంజెఎఫ్, సెక్రటరీ చిక్కాల సతీష్ లయన్ గుమ్మళ్ళ అచ్యుతరామయ్య పాల్గొన్నారు. **మండపేట** మదర్ థెరిసా జయంతిని పురస్కరించుకుని ద్వారపూడిలో ఎస్‌విఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పిహెచ్‌సి ఆవరణలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 75 మంది రక్తదానం చేశారు. ఎఎంసి వైస్ ఛైర్మన్ శ్రీనివాసరావు రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. తొలుత మదర్ థెరిస్సా విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామానికి చెందిన ఎస్‌విఆర్ ఫౌండేషన్ పేదల కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. ఇటీవల రూ.14 లక్షలు విలువ చేసే కైలాస రథాన్ని ఫౌండేషన్ వ్యవస్థాపకులు సంకర నాని గ్రామానికి అందజేశారన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు తొంటపు సత్తిబాబు, ఎస్‌విఆర్ ఫౌండేషన్, మదర్ థెరిసా సేవాసంస్థ సభ్యులు పాల్గొన్నారు. స్థానిక సంగమేశ్వరకాలనిలోని ఎంపిపి పాఠశాల్లో ప్రధానోపాధ్యాయులు ముత్యాల మాణిక్యాంబ ఆధ్వర్యంలో మదర్ తెరిసా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. **ఆలమూరు** మదర్ థెరిసా జయంతిని సందిపూడిలో మదర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా యూత్ ప్రెసిడెంట్ సూరపురెడ్డి సతీష్ తదితరులు మదర్ థెరిసా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. **కొత్తపేట** మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో మదర్ థెరిసా జయంతిని నిర్వహించారు. మండపేట విజయం ఛారిటబుల్ ట్రస్ట్ వారు పేదలకు దుప్పట్లు అందజేశారు. ప్రభుత్వ పాఠశాలలు అవిడి, వానపల్లి , కొత్తపాలెం విద్యార్థులకు ప్లాంకులు, పెన్నులు, పుస్తకాలను పంపిణీ చేశారు.

కొంకాపల్లి మానసికి వికలాంగులకేంద్రంలో స్వీట్లు,పండ్లు పంపిణీచేస్తున్న దృశ్యం

ఎంఎల్ఎ పొన్నాడకు అభినందనలు

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

టిటిడి బోర్డు సభ్యునిగా నియమితులైన ముమ్మిడివరం ఎంఎల్ఏ పొన్నాడ సతీష్ కుమార్ ను మండలానికి చెందిన పలువురు నాయకులు సత్కరించారు. డాక్టర్ వైఎస్ఆర్ హార్టీ కల్చర్ యూనివర్సిటీ బోర్డు సభ్యుడు జిన్నూరి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం ముమ్మిడివరంలోని ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయంలో సతీష్ కుమార్ కు దుశ్శాలువా కప్పి పూలమాలలతో సత్కరించి జ్ఞాపకను అందజేశారు. అభినందించిన వారిలో ఎంపిటిసి సభ్యురాలు వంగా గిరిజా కుమారి, రైతు నాయకులు తదితరులు ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి -రామచంద్రపురం

నేషనల్ హైవే రోడ్లను వెడల్పు చేయుటలో ఏపీ ట్రాన్స్‌కో టవర్లు కొన్ని పక్కకు జరుపుకొనేందుకు కోనసీమకు ప్రధానమైన 132కేవీ కాకినాడ - రామచంద్రాపురం లైన్లను ఆదివారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకు మరమ్మతు దృష్ట్యా విద్యుత్తును నిలుపుదల చేయడం జరుగుతుందని రామచంద్రాపురం విద్యుత్ శాఖ అధికారులు జొన్నాదుల రామారావు, యం.రవి కుమార్, వై.విజయానంద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనివల్ల రామచంద్రాపురం, ముమ్మిడివరం, అమలాపురం ఏరియాలో ఎప్పుడైనా విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడే అవకాశం ఉందన్నారు. వినియోగదారులు సహకరించవలసినదిగా వారు విజ్ఞప్తి చేశారు.

నేరాలు ఘోరాలు

ఉద్యోగం ఇప్పిస్తామని మోసం

ప్రజాశక్తి-కొత్తపేట

ఉద్యోగం ఇప్పిస్తామంటూ మోసం చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు కొత్తపేట ఎస్ఐ వి.మణికుమార్ తెలిపారు. ఆవిడి గ్రామానికి చెందిన రాంపల్లి సుధీర్ రామచంద్రపురం కిట్స్ కాలేజ్‌లో బిటెక్ చేశాడు. చదువుకునే సమయంలో అదే కాలేజీలో ఇంగ్లీషు అధ్యాపకుడు రెడ్డి లక్ష్మీనారాయణతో పరిచయం ఏర్పడింది. విశాఖపట్నం షిప్‌యార్డ్‌లో ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి రాజమహేంద్రవరానికి చెందిన రంపచర్ల కిశోర్‌ను పరిచయం చేసాడు. పలు దఫాలుగా కిషోర్‌కు రూ.2.90 లక్షలు ఇచ్చాడు. ఉద్యోగం కోసం అడుగుతుంటే కాలయాపన చేస్తుండడంతో బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

పేకాడుతున్న ఐదుగురు అరెస్ట్

ప్రజాశక్తి-కొత్తపేట

పేకాడుతున్న ఐదుగురిని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ వి.మణికుమార్ తెలిపారు. వానపల్లి శివారు కోతులతోటలో పేకాట శిబిరంపై ఎస్.ఐ తన సిబ్బందితో దాడి చేశారు. ఐదుగురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.1650 స్వాధీనం చేసుకున్నారు. వీరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్.ఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి దుర్మరణం

ప్రజాశక్తి - తాళ్లరేవు

తూర్పుపేట వద్ద జగ్జీవన్‌రామ్ నగర్ ప్రాంతంలో జాతీయ రహదారి శుక్రవారం రాత్రి రెండు బైకులు ఢీకొని ఒక యువకుడు మరణించగా మరో ముగ్గురిగా గాయాలయ్యాయి. జార్జిపేటకు చెందిన షేక్ అబ్ ఖాదర్ (20) మరణించగా అతని సోదరుడు షేక్ బషీర్‌కు గాయాలయ్యాయి. మరో బైకుపైఉన్న యానాంకు చెందిన కర్రి రాజు, కోరంగి పంచాయతీ సీతారాంపురానికి చెందిన గుబ్బల కాళీ ప్రసాద్‌కు గాయాలయ్యాయి.

జెడ్‌పి పాఠశాలలో కంప్యూటర్ గది దగ్ధం

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

కాలేరు జెడ్‌పి ఉన్నత పాఠశాలలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో కంప్యూటర్ గది దగ్ధమయ్యింది. శుక్రవారం రాత్రి విసిఆర్ గది నుంచి శబ్దం రావడంతో నైట్ వాచ్‌మ్యాన్ బక్కి శ్రీనివాస్ సర్పంచ్ కావేరి శేఖర్ బాబుకు, పాఠశాల హెచ్ఎం ముత్యాల రాజుకు సమాచారం అందించాడు. దీనిపై స్థానికంగా ఉంటున్న ఉపాధ్యాయులు పాఠశాలకు వచ్చి తలుపులు తెరిచేందుకు ప్రయత్నించారు. షార్ట్ సర్క్యూట్‌తో ఏసి నుంచి పొగలు రావడంతో సర్పంచ్ భర్త శేఖర్ బాబు మండపేట ఫైర్ స్టేషన్ కు ఫోన్ చేశారు. ఫైర్ సిబ్బంది, స్థానికులతో కలిసి మంటలను అదుపు చేశారు.


నెహ్రూను పరామర్శిస్తున్న నాయకులు

జ్యోతుల నెహ్రూకు పలువురి పరామర్శ

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

జగ్గంపేట మాజీ ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ సోదరి ఇటీవల మరణించడంతో ఇర్రిపాకలో జ్యోతుల నెహ్రూను శనివారం పలువురు పరామర్శించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం, కేంద్ర మాజీ మంత్రి మల్లిపూడి మంగపతి పల్లంరాజు నెహ్రూను పరామర్శించారు. వారి వెంట మరోతి శివ గణేష్, మల్లిపూడి రాంబాబు, శ్రీవత్సవాయి బాబు, మట్టా ప్రసాద్, నక్కా సత్యనారాయణ, నకిరెడ్డి విష్ణు చక్రరావు, తూము చినబాబు, గణేషుల లక్ష్మణరావు ఉన్నారు.

మహిళా సమానత్వానికి కోర్టుల కృషి

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా మహిళలు ఎదగడానికి న్యాయస్థానాలు చట్టరీత్యా రక్షణ కల్పించడానికి విశేష కృషి చేస్తున్నాయని జెఎన్టియు ప్రొఫెసర్ డాక్టర్ ఆలపాటి శ్రీనివాస్ పేర్కొన్నారు. సర్పవరం జంక్షన్‌లో బోట్ క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా సమానత్వ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 1972 నుంచి ఆగస్టు 26న అంతర్జాతీయ మహిళా సమానత్వ దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. మహిళలకు విలువ, గుర్తింపు లేని చోట స్వేచ్ఛ, స్వాతంత్రం వంటివి ఉండవన్నారు. నేడు ప్రపంచంలో అనేక దేశాల్లో స్త్రీలు పురుషులతో సమానమైన హక్కుల కోసం పోరాడుతున్నారన్నారు. కానీ మన దేశంలో మహిళలు పురుషులతో సమానంగా ఆకాశమే హద్దుగా ఎదుగుతున్నారన్నారు. అడబాల రత్న ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.

స్మార్ట్ సిటీ అవార్డు అభినందనీయం

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

కాకినాడ నగరపాలక సంస్థకు ఇండియన్ స్మార్ట్ సిటీ అవార్డు -2022 ద్వితీయ పురస్కారం లభించడం పట్ల బోట్ క్లబ్ వాకర్స్ సంఘ అధ్యక్షుడు అడబాల రత్న ప్రసాద్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఇంటిలో వచ్చే వేస్ట్‌ను తడి, పొడి చెత్తగా విభజించడం, పరిసరాల పరిశుభ్రత పై ప్రజలను చైతన్యవంతం చేయడంతో బాటు చెత్తను రీసైకిల్ చేయడం వంటి విషయాల్లో ముందుండే స్మార్ట్ సిటీ నగరాలకు 'స్వచ్ఛ సర్వేక్షన్ అభియాన్' లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఉత్తమ పరిశుభ్రత నగరాలకు పురస్కారాలను అందజేస్తోందన్నారు. వీటిలో కాకినాడకు పరిశుభ్ర నగరంగా ద్వితీయ పురస్కారం లభించడం గర్వకారణం అన్నారు.

'వివిఎస్'లో నేడు ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి -యు.కొత్తపల్లి

వివిఎస్ విద్యాసంస్థల్లో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు విద్యాసంస్థల అధినేత అనిశెట్టి కృష్ణారెడ్డి తెలిపారు. ఉదయం 9 గంటల నుండి ఉచిత వైద్య శిబిరాన్ని ఆరోగ్య భారతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో ఫ్యామిలీ ఫిజీషియన్, క్యాన్సర్, మూత్రం, గుండె వ్యాధి నిపుణులు డాక్టర్ ఐవి.రావు, ప్రణబ్, హర్షవర్ధన్, చంద్రమౌళి పాల్గొని రోగులకు వైద్య సేవలందిస్తారని తెలిపారు.

సమస్యలతో జనం సతమతం

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

గోదారి గలగలలు

ఎస్ఎఫ్ఐ సైకిల్ యాత్రతో వెలుగులోకి సమస్యలు

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన విద్యార్థి సంగ్రామ సైకిల్ యాత్రతో విద్యా సంస్థలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు వెలుగులోకి వచ్చాయి. రాష్ట్రంలో అధికారంలోకి రావడమే లక్ష్యంగా టిడిపి, జనసేన వంటి పార్టీలు పాదయాత్ర చేస్తున్న విషయం విదితమే. గతంలో వైసిపి అధినేత కూడా పర్యటనలు చేశారు. ఇటువంటి యాత్రకు భిన్నంగా సమస్యల పరిష్కారమే ఎజెండాగా విద్యార్థి సంఘం చేపట్టిన యాత్రకు విశేష మద్దతు లభించింది. ఈ నెల 21వ తేదీన రాజమహేంద్రవరంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రారంభించగా 24వ తేదీన కందుకూరి రాజ్యలక్ష్మి వుమెన్స్ కాలేజీలో ముగిసింది. యాత్రలో భాగంగా కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వాలు విద్యా రంగంలో అమలు చేస్తున్న విధానాల ఫలితంగా ఎదురౌతున్న ఇబ్బందులను విద్యా ర్థి సంఘం నేతలు వివరించారు. ప్రారంభ, ముగింపు సభల్లో పిడిఎఫ్ఐ ఎంఎల్‌సి ఇళ్ల వెకంటేశ్వరరావు, ఎంఎల్‌సి షేక్ సాబ్జి పాల్గొని తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులతో పాటు, ఉపాధ్యాయుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థి సంఘం నేతలు సంగ్రామ యాత్రలో భాగంగా 40 విద్యాసంస్థలను పర్యటించి సమస్యలను గుర్తించారు. పలు డిమాండ్‌లను ప్రభుత్వం దృష్టికి ఎస్ఎఫ్ఐ తీసుకువెళ్లారు. సుమారు 22 డిమాండ్‌లతో యాత్ర ముందుకు సాగింది.

కాలుష్య కారక పరిశ్రమలపై అభ్యంతరం

కోరమండల్ పరిశ్రమ విస్తరణపై ప్రజలు అభ్యంతరం చేశారు. ఇప్పటి వరకూ 20.50 లక్షల టన్నుల ఎరువులను ఉత్పత్తి చేస్తున్న ఈ పరిశ్రమ 30 లక్షల టన్నుల ఉత్పత్తి చేసేందుకు ప్రణాళికలు తయారు చేసింది. ఈ నేపథ్యంలో కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ప్రజల్లోని సందేహాలను నివృత్తి చేయలేదు. దీంతో ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలు సైతం అభ్యంతరం వ్యక్తం చేశాయి. కాలుష్య కారక పరిశ్రమల వల్ల ఇప్పటికే కాకినాడ ప్రాంతంలో ఎదురౌతున్న ఇబ్బందులు విదితమే. ఈ నేపథ్యంలో కాలుష్య నియంత్రణకు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారో ప్రజలకు జవాబివ్వాల్సిన యాజమాన్యం ఆ దిశగా చర్యలు తీసుకోలేదు. దీంతో 39మంది నేరుగా, 50 మంది లిఖిత పూర్వకగా తమ అభిప్రాయాలను వెల్లడించారు.

జిల్లాలో పోలీసుల పనితీరు సర్వత్రా విమర్శలకు దారి తీస్తోంది. గతంలో గోకవరం మండలం గుమ్మళ్లదొడ్డిలో జరిగిన సంఘటన జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశమైన విషయం విదితమే. తాజాగా కడియం పోలీసుల తీరు మరో సారి రచ్చకెక్కింది. ఈ ఘటనలో దళిత, ప్రజా సంఘాల ఆందోళనతో ప్రభుత్వ యంత్రాంగం దిగొచ్చి సదరు ఎస్ఐపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేయటంతో వివాదం సద్దుమణిగింది. ఈ ఘటనలో బాధితుడైన వడ్డి వెంకట ప్రసాద్ నిర్బంధ హింస కారణంగా తీవ్ర అనారోగ్యానికి గురై ఎట్టకేలకు ప్రాణాపాయం నుంచి బయటపట్టాడు. ప్రాణాలతో బయటపడి ఏడు రోజులైనా ఇప్పటికీ నిలబడలేని పరిస్థితిలో ఉన్నాడు. ఒక మిస్సింగ్ కేసులో తనను విచారించే క్రమంలో పోలీసులు వ్యవహరించిన తీరు విస్మయానికి గురిచేసింది. తాగునీరు అడిగితే మూత్రం తాగమన్నారని వాపోయాడు. క్రిమినల్ ప్రొసిజర్ కోడ్ ప్రకారం అనుమానితుని లేదా సాక్షిని గాని కేసు సంబంధించిన అంశాల గురించి తనకు తెలిసిన విషయాన్ని పోలీసుల ముందు తెలియపర్చడానికి అతనికి నోటీసు అందజేసి తేదీ సమయం తెలియజేయాల్సి ఉంటుంది. అలా కాక అదుపులోకి తీసుకునే అధికారం, హక్కు పోలీసులకు లేదు. ఒక వేళ అతనిని అదుపులోకి తీసుకుంటే ఎక్కడైతే అదుపులోకి తీసుకున్నారో అక్కడ స్థానికపోలీసు స్టేషన్‌లో అతని అరెస్టుకు సంబంధించి సమాచారం అక్కడ పోలీసు జనరల్ డైరీలో నమోదు చేయించవల్సి ఉంటుంది. అరెస్టయిన వ్యక్తికి అతని రక్త సంబంధీకులకు అరెస్టు సమాచారం తప్పనిసరిగా తెలియజేయాలి. ఈ కేసులో దీనికి భిన్నంగా కడియం పోలీసులు వ్యవహరించడంతో పాటు కేసు రాజీ చేసుకోవాలని బాధిత యువకుడికి నగదు ఆశ చూపారనే ఆరోపణలు సైతం విన్పించాయి.

యానాం వార్తలు


ఎంఎల్ఎ పొన్నాడకు పుష్పగుచ్ఛమిస్తున్న రామ్మూర్తి, దినేష్

ఎంఎల్ఎ పొన్నాడకు పలువురి శుభాకాంక్షలు

ప్రజాశక్తి - యానాం

ముమ్మిడివరం ఎంఎల్ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ టిటిడి బోర్డు మెంబర్‌గా నియమితులవడంతో యానాం ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. యానాం తెలగా అభ్యుదయ సంఘం అధ్యక్షుడు కాటంశెట్టి వెంకట రామమూర్తి శనివారం ఎంఎల్ఎను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రామ్మూర్తి మాట్లాడుతూ పొన్నాడ సతీష్ మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యానాం ప్రెసిడెంట్ అర్థాని దినేష్‌ఉన్నారు.

నేడు ఎల్‌డిసి, స్టోర్ కీపర్ పరీక్ష

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి వ్యాప్తంగా 165 ఎల్‌డిసి, 55 స్టోర్ కీపర్ పోస్టుల భర్తీకి ఆదివారం 10 కేంద్రాల్లో పరీక్ష నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా యానాంలో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆర్ఎఒ మునిస్వామి తెలిపారు. పుదుచ్చేరివ్యాప్తంగా దాదాపు 50 వేల మంది నిరుద్యోగులు దరఖాస్తు చేయగా యానాంలో సుమారు 3500 మంది దరఖాస్తు చేశారన్నారు. అభ్యర్థులు పరీక్షకు సకాలంలో హాజరు కావాలని ఆర్ఎఒ సూచించారు.

28న కొబ్బరి చెక్కల కోసం వేలం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక మరిడమ్మ అమ్మవారి ఆలయంలో కొబ్బరి చెక్కలు తీసుకునేందుకు ఈనెల 28న బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఎసి సిహెచ్.రామ్మోహనరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయ అనువంశిక ధర్మకర్త డాక్టర్ చింతపల్లి బ్రహ్మాజీ ఆధ్వర్యంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ డివిజనల్ ఇన్‌స్పెక్టర్ చల్లా ఉదయబాబు పర్యవేక్షణలో ఆలయ కాలక్షేప మండపంలో ఈ వేలం పాటలు నిర్వహిస్తామని చెప్పారు. రెండేళ్లకు సంబంధించి కొబ్బరి చెక్కలు తీసుకునే హక్కుకు సంబంధించి ఈ వేలంపాట నిర్వహిస్తున్నారన్నారు.

చలో గాజువాకను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

ఈ నెల 27న గాజువాకలో చేనేత సదస్సును విజయవంతం చేయాలని గాంధీ చేనేత సొసైటీ అధ్యక్షులు తూతిక సత్యనారాయణ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక అంకయ్యపేటలోని గాంధీ చేనేత సహకార సంఘం వద్ద జరిగిన సమావేశంలో చలో గాజువాక పోస్టర్‌ను విష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం చేనేత పరిశ్రమ తీవ్ర సంక్షోభంలో ఉందన్నారు. చేనేత కార్మికులకు చేతినిండా పని లేక, కుటుంబాలు గడవక ఇతర పనుల్లోకి వెళుతున్నారన్నారు. చేనేత సొసైటీలు సైతం అంతంత మాత్రంగా నడుస్తున్నాయన్నారు. చేనేత రంగంపై ఆధారపడ్డ అన్ని విభాగాల కార్మికులు పనులు లేక పస్తులతో అవస్థలు పడుతున్నారన్నారు. ఈ తరుణంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత రంగం పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గాజువాకలో జరిగే ఈ చేనేత సదస్సును విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్ కట్టా రాజబాబు, విశ్వనాథం పరదేశి, జల్దాని సుబ్రహ్మణ్యం, చల్లా రామకృష్ణ పాల్గొన్నారు.

చలో గాజువాక పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు


ఉప్పాడలో వెనక్కి వెళ్లిన అలలు

500 మీటర్లు వెనక్కి వెళ్లిన సముద్రం

ప్రజాశక్తి -యు. కొత్తపల్లి

నిత్యం ఎగసిపడే అలలతో ఉండే ఉప్పాడ సముద్ర తీరం శనివారం ఒక్కసారిగా 500 మీటర్లు వెనక్కి వెళ్లిపోయింది. శనివారం ఉదయం ఉప్పాడ, కాకినాడ తీర ప్రాంతం సముద్రపు అలలు రక్షణగా వేసిన రాళ్ళను తాకుతూ కెరటాలు బీచ్ రోడ్డు పైకి వచ్చాయి. ఒక్కసారిగా సముద్రం వెనక్కి వెళ్ళింది. సముద్రమంతా ఎటువంటి అలల అలజడి లేకుండా ప్రశాంత వాతావరణంలో ఉంది. శనివారం అర్ధరాత్రి నుంచి వాతావరణంలో మార్పులు ఏర్పడ్డాయి. దీంతో పలుచోట్ల వర్షం కురిసింది. పలు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. చల్లటి వాతావరణం ఏర్పడి, వర్షం కురుస్తున్నప్పటికీ సముద్రంలో ఎటువంటి అలజడి చేయకుండా, సముద్రం వెనక్కి వెళ్లడంతో పలువురు ఆశ్చర్యానికి గురవుతున్నారు.

మహారాజశ్రీ 4వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు రాజమహేంద్రవరం

O.S.No. 398/2019

Between:
M/s. Syndicate Bank,Innespeta Main Branch, Rep. by its Chief Manager, Rajamahendravaram ...**Plaintiff**

AND

D-1: Akula Sivaram, S/o. Adinarayana, Hindu, aged 36 Years, Business, R/o. D.No. 89-25-32, Opp. Bakrishna Ceramic Factiory, Morampudi Center, Rajahmundry.
D-2: P.Mohana Gowri Shankar, S/o. Nageswara Rao, Hindu, aged 43 Years, Business, D.No. 85-1-8, V.L.Puram, Rajahmundry, E.G.Dist. ...**Defendants**

పై నెంబరు దావాలో ప్రతివాదులు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు /నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్ప వేయుచున్నారు. కావున **ది.28-08-2023 సం॥రం తేదీ ఉదయం గం॥10:30 ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను.** లేని ఎడల సదరు దావా మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
జి.ఎస్.ఎస్.మురళీమోహన్
రాజమండ్రి, **జి.వి.రామలక్ష్మి**
10-8-2023. అడ్వకేట్స్, రామండ్రి.

పిహెచ్‌సికి వెళ్లే మార్గం సుగమం

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

వేట్లపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంనకు వెళ్ళేందుకు మార్గం సుగమం అయ్యింది. రహదారి ఇలా- పిహెచ్‌సికి వెళ్ళేది ఎలా అని ప్రజాశక్తి పత్రికలో వచ్చిన వార్త కథనంపై అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించారు. సామర్లకోట ఎంపిపి బొబ్బరాడ ఆదేశాల మేరకు బడ్జెట్, నిధుల కేటాయింపు లేకపోయినా ఆర్‌డబ్ల్యుఎస్ ఆధ్వర్యంలో సుమారు రూ.50 వేల వ్యయంతో తవ్విన కల్వర్టు స్థానే దానిని పూడ్చుతూ నిర్మాణం పనులు సోమవారం పూర్తి చేశారు. పనులు పూర్తి చేశామని రెండు రోజులు కల్వర్టు బాగా ఆరాక వినియోగంలోవి తెస్తామని ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ జి పద్మరూప తెలిపారు.

రోడ్డులో పూర్తయిన కల్వర్టు నిర్మాణ పనులు

మణిపూర్ బాధితులకు పరుపుల పంపిణీ

ప్రజాశక్తి - పెద్దాపురం

పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో మణిపూర్ అల్లర్ల వల్ల సర్వం కోల్పోయిన 262 బాధిత కుటుంబాలకు రూ.4 లక్షల విలువైన పరుపులను అందజేసినట్లు కాకినాడ జిల్లా యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు దొమ్మేటి సామ్యూల్ సాగర్ తెలిపారు. శనివారం పెద్దాపురంలో ఆయన మాట్లాడుతూ ఈ సామగ్రిని సంస్థ రీజనల్ చైర్మన్ డాక్టర్ లంక పురుషోత్తమ దాసు, పిఠాపురం సంస్థ చైర్మన్ సికె.సింగ్, తుని సంస్థ చైర్మన్ ఎ.ఆనందకుమార్ తదితరుల ఆధ్వర్యంలో మణిపూర్‌లో పర్యటించి బాధితులకు అందజేశామన్నారు. బాధితులకు తమకు తోచిన రీతిలో సహాయ సహకారాలు అందించవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

బాధితులకు పరుపులు అందజేస్తున్న ప్రతినిధులు

పల్లంరాజు నియామకం పట్ల పలువురి హర్షం

ప్రజాశక్తి -కొత్తపేట

భారత మాజీ రక్షణ శాఖామంత్రి ఎం ఎం పల్లంరాజు ను కాంగ్రెస్ అధిష్టానం ఇటీవల భారత జాతీయ కాంగ్రెస్ అత్యున్నత నిర్ణయా ధికార కమిటీ సిడబ్ల్యుసి లో ప్రత్యేక ఆహ్వానితులుగా నియమించడం పట్ల ఎ పి సి సి డెలిగేట్, కొత్తపేట అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముషిణి రామకష్ణారావు హర్షాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాకినాడ కాంగ్రెస్ కార్యాలయంలో ఎపిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు సమక్షంలో జరిగిన అభినందన సభలో పల్లంరాజుని ముషిణి రామకృష్ణ ఘనంగా సత్కరించారు

దస్తావేజు పోయినది

నా యింటికి సంబంధించిన ది.07-05-1994వ తేదీ గల ద.నెం.1140/1994రు గల ఒరిజినల్ దస్తావేజును జిరాక్సు కాపీ తీయించు నిమిత్తం నేను ది.17-03-2023 సం॥రం తేదీన పిఠాపురం మా ఇంటి దగ్గర నుండి మున్సిపల్ ఏరియాలో గల జిరాక్సు షాపుకు నా భర్త గారి బండిపై వెళ్ళుతుండగా సదరు దస్తావేజు పెట్టిన కవరు దారిలో ఎక్కడో జారిపడిపోయినది. చుట్టుప్రక్కల ఎంత వెతికిననూ కనిపించలేదు. ఎవరికైనా దొరికిన ఎడల ఈ క్రింది చిరునామా అందజేయగలరు.

గండేపల్లి దుర్గ
భర్త: విజయదుర్గ, డో.నెం.5-2-25/ఎ, సీతయ్యగారి తోట, పిఠాపురం.
సెల్: 94933 44447

ప్రయోగాత్మకంగా నిరూపించగలిగేదే సైన్స్

ప్రజాశక్తి -కరప

భారతదేశం సైన్స్ అండ్ టెక్నాలజీ సహకారంతో చంద్రునిపైన మన జెండా ఎగురవేయగలిగామని విద్యార్థులకు ఉపాధ్యాయులు ఐ.ప్రసాదరావు తెలిపారు. శనివారం గురజానపల్లి హైస్కూల్లో పదో తరగతి విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కల్పించారు. పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఏరో స్పేస్, ఏరోనాటికల్ ఇంజినీరింగ్, ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ వంటి ఎన్నో నూతన కోర్సులు అందుబాటులోకి వచ్చాయన్నారు.

IN THE COURT OF THE IV ADDL. JUNIOR CIVIL JUDGE: KAKINADA
O.S.No. 1115/2022
Between:-
Sangadi Varahavataram ...Plaintiff
and
Pemmadi Devika,
W/o Adinarayana, DNo.51-13-127 Satyadevi Nagar, Jagannaickpur, Kakinada ...Defendant

In the above matter the Defendant evading to receive suit summons from the Hon'ble Court. The above matter is posted to **25-09-2023** for the appearance of the Defendant before the Hon'ble Court at **10-30** A.M. on that day and present in-person or through his Advocate and file her objections if any. If she fails to appear before the Hon'ble Court, the matter will be decided in her absence.

// By Order //
G.V.R.Sarma, Advocate
D.No.8-14-22, G-7, Rajaratna Residency, Gandhinagar,
Kakinada Kakinada-533004
Date: 26-08-2023 Cell: 94401 18123

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

తూర్పు గోదావరి జిల్లా, నల్లజర్ల మండలం, ప్రకాశరావు పాలెం, గ్రామానికి చెందిన కూన పాము నాని బాబు, తండ్రి: వీర్రాజు (లేటు)కు నల్లజర్ల గ్రామ రెవిన్యూ పరిధిలో సర్వే నెంబర్ 378/1bలో 65 సెంట్లు భూమికి సంబంధించిన నెం.1891/2020 గల ఒరిజినల్ దస్తావేజులు 10-08-2023వ తేదీన ప్రకాశరావు పాలెం గ్రామం నుండి నల్లజర్ల బస్సులో వస్తూ ఉండగా దస్తావేజులు కలిగిన బ్యాగు పోయింది. దొరికిన వారు ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

కూన పాము నాని బాబు
డోర్ నెంబర్: 1-102, వై జ్ కాలేజీ దగ్గర, ఎస్సీ కాలనీ-ప్రకాశ రావు పాలెం, నల్లజర్ల మండలం.
ఫోన్ నెంబర్: 70934 92027

ప్రకటన

మహారాజశ్రీ పిఠాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.No. 6/2023, I.A.No. 7/2023
I.P.No. 2/2021

బిట్వీన్:
దేవులపల్లి గంగాధర్ **...పిటీషనరు**
అండ్
1) దూలం అప్పారావు అండ్ అదర్స్
12) వనపర్తి విజయ, భర్త: రాజబాబు, 50 సం॥లు, ఎ.కొత్తపల్లి, తొండంగి మండలం, తుని జె.సి.జె.
13) వనపర్తి రాంబాబు, తండ్రి: రాజబాబు, 25 సం॥లు, ఎ.కొత్తపల్లి, తొండంగి మండలం, తుని జె.సి.జె.
14) వనపర్తి బేబి, తండ్రి: రాజబాబు, 25 సం॥లు, ఎ.కొత్తపల్లి, తొండంగి మండలం, తుని జె.సి.జె.
...రెస్పాండెంట్లు

పై నెంబరు పిటీషనులో వాది మిమ్మల్ని ఆర్-12 టు ఆర్-14 వనపర్తి రాజబాబు వారసులుగా చేర్చమని కోరి ఉన్నారు. మీరు పై పిటీషనులో నోటీసు అందుకోనందున శ్రీ కోర్టు వారు పేపరు ద్వారా నోటీసు ఆర్డరు వేసినారు. కావున మీ అభ్యంతరములు ది.29-08-2023వ తేదీ ఉదయం గం॥10:30 పై కోర్టు వారి ఎదుట హాజరై తెలియజేయవలెను. లేని ఎడల మీకు వ్యతిరేకముగా తీర్పు చెప్పబడును.

బత్తిన లక్ష్మణ దొర
అడ్వకేట్, పిఠాపురం.
సెల్: 98481 84474

రాజ్యాంగం ద్వారానే బడుగు వర్గాలకు రక్షణ

ప్రజాశక్తి -కరప

బడుగు బలహీన వర్గాలకు రాజ్యాంగం ద్వారా మాత్రమే రక్షణ కలుగుతుందని రంగరాయ కాలేజీ ప్రొఫెసర్ డాక్టర్ డి.వీరయ్య అన్నారు. శనివారం కరప చిరంజీవి కల్యాణ మండపంలో ఎస్‌సి, ఎస్‌టి, బిసి రైట్స్ జస్టిస్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు చాట్రా శ్రీనివాసరావు, కార్యదర్శి వింత సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన దళిత బహుజన మహాగర్జనలో ప్రముఖ వైద్యులు డాక్టర్ బోండా సూర్యారావు మాట్లాడారు. సామాజిక స్పృహతో ఎన్నికల్లో విజ్ఞతతో ఓటు వినియోగించుకోవాలన్నారు. డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు దళిత బహుజనలు ఒక తాటిపైకొస్తేనే రాజ్యాధికారం సాధించగలరని డాక్టర్ చప్పిడి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సవిలే రాజేష్, రొక్కాల నూకరాజు, జల్లా శివకుమార్, దాలిపర్తి శ్రీనివాస్, గ్రామాల వివిధ వర్గాలను చెందిన మహిళలు అంబేద్కర్ యువజన సేవా సంఘం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

గిఫ్ట్ డీడ్ పోయినది

చాగల్లు మండలం, గౌరీపల్లి గ్రామ కాపురస్తుడు ఉండవల్లి వెంకట సత్య నరసింహ మూర్తి కుమారుడు ఉండవల్లి శ్రీహర్షిత్ తెలియజేసు కొనునది నాకు సంభందించి 2262/2006 నంబరతో కొవ్వూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్టర్ కాబడిన గిఫ్ట్ డిడ్ తీసుకోని లీగల్ ఒపీనియన్ కొరకు ది.25-8-2023 కొవ్వూరులో గల ప్లీడర్ గారి వద్దకు వచ్చినాను. ప్లీడర్ గారు సదరు గిఫ్ట్ డిడ్ పరిశీలించి గిఫ్ట్ డిడ్‌కు జిరాక్స్ అడగడంతో ఒరిజినల్ గిఫ్ట్ డిడ్ తీసుకోని జిరాక్స్ నిమిత్తం కొవ్వూరు బజార్లోగల జిరాక్స్ సెంటర్‌కు బైక్ పై వెళ్లుచుండగా మార్గమధ్యలో పడిపోయినది. ఈ డాక్యుమెంట్ దొరికిన వారు క్రింద తెలిపిన అడ్రస్‌కు సమాచారం ఇప్పించండి.

ఉండవల్లి శ్రీహర్షిత్
తండ్రి: వెంకటసత్య నరసింహ మూర్తి, డో.నెం.9/18, రామాలయం వద్ద, గౌరీపల్లి, చాగల్లు మండలం, తూ॥గో॥జిల్లా.
సెల్: 95053 85557

ప్రకటన

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో :: పిఠాపురం

E.P.No. 48/2018, O.S.No. 202/2012

బిట్వీన్:
కుందేటి వరప్రసాద్ **...వాది /డి. హెచ్.ఆర్**
మరియు
బంగారు లక్ష్మి & అదర్స్
...ప్రతివాదులు/ జె.డి.ఆర్స్

3వ జె.డి.ఆర్ /3వ ప్రతివాది:
3) బంగారు శ్రావణ్ కుమార్, తండ్రి: లేటు నాగేశ్వరరావు, వయసు 19 సం॥లు, సాయి కాన్వెంట్ స్కూల్, మెయిన్‌రోడ్డు, కోటనందూరు మండలం, తుని జె.సి.జె.లిమిట్స్

పై నెంబరు పిటీషను నందు మీరు 3వ జె.డి.ఆర్. అయిన మీకు ఎన్నిమార్లు నోటీసులు పంపిననూ అవి తీసుకొనక ఉద్దేశపూర్వకంగా కాలయాపన చేయుచున్నందున, మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు ది.05-09-2023వ తేదీ పేపరు ప్రకటన ద్వారా వాయిదా వేసియున్నారు. సదరు వాయిదాకు మీరు స్వయంగా గాని, అడ్వకేట్ ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట **ది.05-09-2023 సం॥రం తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను.** లేని ఎడల సదరు పిటీషను మీ పరోక్షమందు తీర్మానించబడున.

వాయిదా తేది : 05-09-2023

వి.వి.నగేష్
అడ్వకేట్, పిఠాపురం.
సెల్: 94403 18115

ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఎన్నిక

పిఠాపురం : ఎస్ఎఫ్ఐ మండల కమిటీని శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్ష కార్యదర్శులుగా బి.వెంకటేష్, కె.సిద్ధు, ఉపాధ్యక్షునిగా ప్రకాష్, లోవరాజు, శ్రీకాంత్, ప్రసన్న, సహాయ కార్యదర్శులుగా శ్రీరామ్, చిన్ని, గణేష్, సభ్యులుగా భవాని, రాముడు, నారాయణ, యమిలి, రేష్మి, రమ్య, సాయి ఎన్నికయ్యారు.

హాస్టల్ విద్యార్థులకు కిట్లు పంపిణీ

ఐ.పోలవరం : జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆదేశాల మేరకు మండలంలో ఉన్న సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహంలో చదువు తున్న సుమారు 60 మంది విద్యార్థులకు రెడ్ క్రాస్ సొసైటీ సమకూర్చిన హైజినిక్ కిట్లను శనివారం అందజేశారు. కె.సత్యనారాయణ, వెంకటపతిరాజు పాల్గొన్నారు.

మహాజన సభ నోటీసు

కృషీవల కోకోనట్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ మహాజన సభ ది.27-09-2023 బుధవారం మధ్యాహ్నం 3:00 గంటలకు అంబాజీపేట మన కార్యాలయం డో.నెం. 1-144/1 (ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం భవనం పైన) నందు నిర్వహించుటకు నిర్ణయం జరిగినది. కావున మన కంపెనీ డైరెక్టర్లు, షేర్ హోల్డర్స్ మహాజన సభకు విచ్చేయవలసినదిగా కోరి ప్రార్థించుచున్నాము.

అంబాజీపేట,
26-08-2023
చైర్మన్
గణపతి వీర రాఘవులు
కృషీవల కోకోనట్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్, అంబాజీపేట, డో.నెం.1-144/1, అంబాజీపేట, డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.